**15వ అధ్యాయం**

# ١٥ - بَابٌ فِي الْمُحَافَظَةِ عَلَى الأَعْمَالِ

# సత్కార్యాలను నిత్యం పాటిస్తూ ఉండాలి

قال الله تعالى: ﴿أَلَمْ يَأْنِ لِلَّذِينَ ءَامَنُوٓا۟ أَن تَخْشَعَ قُلُوبُهُمْ لِذِكْرِ ٱللَّهِ وَمَا نَزَلَ مِنَ ٱلْحَقِّ وَلَا يَكُونُوا۟ كَٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَـٰبَ مِن قَبْلُ فَطَالَ عَلَيْهِمُ ٱلْأَمَدُ فَقَسَتْ قُلُوبُهُمْ﴾ [الحديد: ١٦]، وقال تعالى: ﴿وَقَفَّيْنَا بِعِيسَى ٱبْنِ مَرْيَمَ وَءَاتَيْنَـٰهُ ٱلْإِنجِيلَ وَجَعَلْنَا فِى قُلُوبِ ٱلَّذِينَ ٱتَّبَعُوهُ رَأْفَةً وَرَحْمَةً وَرَهْبَانِيَّةً ٱبْتَدَعُوهَا مَا كَتَبْنَـٰهَا عَلَيْهِمْ إِلَّا ٱبْتِغَآءَ رِضْوَٰنِ ٱللَّهِ فَمَا رَعَوْهَا حَقَّ رِعَايَتِهَا﴾ [الحديد: ٢٧]، وقال تعالى: ﴿وَلَا تَكُونُوا۟ كَٱلَّتِى نَقَضَتْ غَزْلَهَا مِنۢ بَعْدِ قُوَّةٍ أَنكَـٰثًا﴾ [النحل: ٩٢]، وقال تعالى: ﴿وَٱعْبُدْ رَبَّكَ حَتَّىٰ يَأْتِيَكَ ٱلْيَقِينُ﴾ [الحجر: ٩٩].

وَأَمَّا الأَحَادِيثُ؛ فَمِنْهَا:

అల్లాహ్ సెలవిచ్చాడు : "విశ్వాసుల హృదయాలు అల్లాహ్ ప్రస్తావనతో చలించే సమయం, ఆయన అవతరింపజేసిన సత్యం ముందు వంగిపోయే సమయం ఇంకా రాలేదా? పూర్వం గ్రంథం ఇవ్వ బడిన ప్రజల మాదిరిగా వారు మారిపోకూడదు. ఒక సుదీర్ఘకాలం వారిపై గడచిపోయింది. అప్పుడు వారి హృదయాలు కఠినమయ్యాయి." (అల్ హదీద్ : 16)

ఇంకొకచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : వారం దరి తరువాత మేము మర్యమ్ కుమారుడగు ఈసాను ప్రభవింపజేశాము, ఆయనకు ఇన్జీల్‌ను ప్రసాదించాము. ఆయనను అనుస రించిన వారి హృదయాలలో మేము జాలిని, కరుణను కలిగించాము. వైరాగ్యాన్ని (రుహ్‌బానియత్‌ను) వారు స్వయంగా కని పెట్టారు. మేము దానిని వారిపై విధించలేదు. కాని అల్లాహ్ ప్రసన్నతను పొందటానికి వారే స్వయంగా ఈ దురాచారాన్ని సృష్టించుకున్నారు. కాని తరువాత దానిని పాటించే విషయంలో మాత్రం న్యాయం చేకూర్చలేకపోయారు." (అల్ హదీద్ : 27)

మరొకచోట ఇలా సెలవిస్తున్నాడు : "స్వయంగా తాను శ్రమతో నూలు వడికి, తరువాత తానే దానిని ముక్కలుముక్కలుగా చేసిన స్త్రీ మాదిరిగా చేయకండి." (అన్ నహ్ల్ : 92)

వేరొక చోట ఇలా అంటున్నాడు : "అవశ్యంగా వచ్చే చివరి గడియ (మరణ ఘడియ) వరకూ నీ ప్రభువు దాస్యం చేస్తూ ఉండు."

(అల్ హిజ్ర్ : 99)

ఇక ఈ విషయానికి సంబంధించిన హదీసులు:

١٥٣- حَدِيثُ عَائِشَةَ: وَكَانَ أَحَبُّ الدِّينِ إِلَيْهِ مَا دَاوَمَ صَاحِبُهُ عَلَيْهِ. وَقَدْ سَبَقَ فِي الْبَابِ قَبْلَهُ.

153. ఇంతకు ముందు 14వ అధ్యాయంలో వచ్చిన (హదీసు వరుస సంఖ్య 142 చూడండి) హజ్రత్ ఆయిషా (రజి. అన్హా) హదీసులోని ఈ క్రింది వాక్యం సదరు అధ్యాయానికి కూడా వర్తిస్తుంది.

(దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు): "(మనిషి చేసే) ధర్మకార్యాలన్నిటిలో అతను నిత్యం చేస్తూ ఉండే కార్యమే దైవానికి అత్యంత ప్రీతికరమైనది."

١٥٤ ـ وعن عمرَ بنِ الخطابِ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ نَامَ عَنْ حِزْبِهِ مِنَ اللَّيْلِ، أَوْ عَنْ شَيْءٍ مِنْهُ فَقَرَأَهُ مَا بَيْنَ صَلاةِ الْفَجْرِ وَصَلاةِ الظُّهْرِ، كُتِبَ لَهُ كَأَنَّمَا قَرَأَهُ مِنَ اللَّيْلِ» رواه مسلم.

154. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉద్బోధించారు : "ఏ వ్యక్తి అయినా తాను రోజూ రాత్రిపూట ఆనవాయితీగా చేసే ఆరాధననుగాని, లేక అందులో కొంత భాగంగాని చేయకుండా నిద్రపోయి, (తెల్లవారాక) ఫజ్ర్ నమాజు నుంచి జుహర్ నమాజు వరకూ - ఈ మధ్యకాలంలో - ఎప్పుడు నెరవేర్చినా అతను దానిని రాత్రిపూట నెరవేర్చినట్లుగానే వ్రాసుకోబడుతుంది.

*(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజు ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఈ హదీసులో "హిజ్బ్" అనే పదం వాడబడింది. అసలు చెరువునుండి నీళ్ళు తీసుకునే 'వంతు'ను హిజ్బ్ అని అంటారు. కాలక్రమంలో మనిషి స్వచ్ఛందంగా నిర్ణయించుకొని పాటించే నఫిల్ ఆరాధనలకోసం ఈ పదాన్ని వాడటం జరిగింది. ఉదాహరణకు ప్రజలు తాము ప్రతిరోజూ ఇన్ని రకాతులు నఫిల్ నమాజులు చేస్తామని, రోజూ ఖుర్‌ఆన్‌లోని కొంతభాగం పారాయణం చేస్తామని స్వచ్ఛందంగానే నిర్ణయించుకుంటారు. అలాంటి ఆనవాయితీలను క్రమం తప్పకుండా పాటిస్తూ ఉండాలని ఈ హదీసు పురికొల్పుతోంది. ఎప్పుడైనా ఏ కారణం వల్లనయినా సమయానికి ఆ ఆనవాయితీని పాటించలేకపోయినప్పటికీ వీలైనంత తొందరగా దానిని నెరవేరిస్తే పూర్తి పుణ్యం లభిస్తుంది. సమయం తప్పినందువల్ల పుణ్యంలో మాత్రం ఎలాంటి కోత విధించబడదు.

١٥٥ - وعن عبدِ اللهِ بنِ عمرِو بنِ العاصِ رضي الله عنهما قال: قال لي رسولُ الله ﷺ: «يَا عَبْدَ اللهِ! لاتَكُنْ مِثْلَ فُلانٍ، كَانَ يَقُومُ اللَّيْلَ فَتَرَكَ قِيَامَ اللَّيْلِ» متفقٌ عليه.

155. దైవప్రవక్త (సల్లం) తనకు ఈ విధంగా ఉపదేశించారని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తెలియజేశారు: "ఓ అబ్దుల్లాహ్! ఫలానా వాడిలా అయిపోకు! అతను (ప్రతిరోజూ) రాత్రిపూట (శక్తికి మించిన) నఫిల్ నమాజులు చేస్తూ ఉండేవాడు. కాని తరువాత (వెగటు కలిగి) అసలు రాత్రి పూట నమాజులు చేయటమే మానేశాడు. *(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని 'తహజ్జుద్' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని 'ఉపవాస' ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)*

## ముఖ్యాంశాలు

1. ఎవరిలోనైనా ఏదైనా విమర్శించదగిన తప్పు కనిపిస్తే నలుగురిలో అతని పేరు ప్రస్తావించకుండా ఆ తప్పును గురించి ప్రజలకు తెలియజేయాలి. దానివల్ల ప్రజలు ఆ తప్పును తెలుసుకొని దానికి దూరంగా ఉంటారు. ఇతరుల తప్పుల్ని దూరం చేయడానికి అనుసరించదగిన ఉత్తమ నైతిక విధానం ఇదే!
2. మనిషి ఏదైనా మంచి పని మొదలుపెడితే ఇక దానిని నిర్విరామంగా, పాటిస్తూ ఉండటం అభిలషణీయం.
3. నఫిల్ ఆరాధనల్లో, స్వచ్ఛంద సత్కార్యాల్లో శక్తికి మించిన భారాన్ని నెత్తిన వేసుకోకూడదు. అలా చేసే సామాన్యంగా ప్రజలు విసుగుతో ఆరాధనలు చేయటం మానేస్తుంటారు.

١٥٦ ـ وعن عائشةَ رضي الله عنها قالت: كان رسولُ الله ﷺ إذَا فَاتَتْهُ الصَّلاةُ مِنَ اللَّيْلِ مِنْ وَجَعٍ أَوْ غَيْرِهِ، صَلَّى مِنَ النَّهَارِ ثِنْتَيْ عَشْـرَةَ رَكْعَةً» رواه مسلم.

156. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) నొప్పి లేక ఏ ఇతర కారణం వల్లనయినా రాత్రి నమాజు (తహజ్జుద్) చేయలేకపోతే పగలు పన్నెండు రకాతులు (చేసి దానిని) పూర్తిచేసేవారు. *(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజు ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

నఫిల్ నమాజులకు ఖజా పాటించనవసరం లేదుగాని - సదరు హదీసులో దైవప్రవక్త (స) చేసినట్లు - ఒకవేళ వాటిని పూర్తిచేస్తే అభిలషణీయంగా (ముస్తహబ్‌గా)నే పరిగణించ బడుతుంది.